**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:118 | volume::1, Issue:118 | బుధవారం 26 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## జీహెచ్ఎంసీలో 27 అర్బన్ లోకల్ బాడీల విలీనం

# క్యాబినెట్ కీలక నిర్ణయాలు



-నగర విస్తరణకు అనుగుణంగా భారీ పరిపాలనా పునర్వ్యవస్థీకరణ...

-మూడు డిస్కమ్‌లు, భూగర్భ విద్యుత్ కేబుల్ ప్రాజెక్టుకు ఆమోదం...

-పరిశ్రమలకు స్వంత విద్యుత్ ఉత్పత్తికి గ్రీన్ సిగ్నల్...

**హైదరాబాద్, 25 నవంబర్** తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో అత్యంత కీలక పరిపాలనా నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ కోర్ అర్బన్ ప్రాంత పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని తీర్మానించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల, బయట ఉన్న మొత్తం 27 అర్బన్ లోకల్ బాడీల విలీనం కోసం జీహెచ్ఎంసీ మరియు మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రంరెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాకు వివరించారు. నగర మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడు విద్యుత్ సర్కిళ్ల ఆధారంగా అమలు చేయనున్న ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.14,725 కోట్ల వ్యయం అంచనా వేయబడింది.అలాగే రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు 3 వేల మెగావాట్ల సౌర విద్యుత్, 2 వేల మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం నిర్ణయించింది.పంపుడ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకునే సంస్థలకు అనుమతులు ఇవ్వడంతో పాటు 10 వేల మెగావాట్ల సామర్థ్యంతో కొత్త ప్లాంట్ల ఏర్పాటు కోసం భూమి, నీరు కేటాయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కొత్త పరిశ్రమలు స్వంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు 'క్లీన్ అండ్ గ్రీన్' విధానంలో ప్రత్యేక అవకాశాలు కల్పించారు. అలాగే రామగుండం, పాల్వంచ, మక్తల్ ప్రాంతాల్లో నూతన విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అవకాశాలను కూడా రిశీలించాలని క్యాబినెట్ నిర్ణయించింది. 56 ఏటీసీలతో పాటు జూబ్లీహిల్స్‌తో సహా మరో ఆరు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్లుగా మార్చేందుకు ఆమోదం తెలిపింది.

## మల్లన్నసాగర్‌పై సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు ఘాటుగా ప్రత్యుత్తరం



**ఓదెల, 25 నవంబర్** మల్లన్నసాగర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెద్ద రాజకీయ కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో స్పందించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామంలోని చెక్‌డ్యామ్ పేల్చివేత ఘటన స్థలాన్ని గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించిన హరీశ్‌రావు, కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. "మల్లన్నసాగర్‌ను ఎవరు కట్టారు? నీ తాత కట్టిండా? కేసీఆర్ కట్టలేదు?" అంటూ ఆయన సీఎం రేవంత్‌పై నేరుగా ప్రశ్నించారు. గతంలో కూడా కాంగ్రెస్ పాలనలో చెరువులు, చెక్‌డ్యామ్‌ల పేల్చివేతలు జరిగినట్లు హరీశ్‌రావు ఆరోపించారు. భోజన్నపేట వద్ద హుస్సేన్ మియావాగు చెక్‌డ్యామ్‌ను కూడా ఇదే తరహాలో కూల్చివేశారని గుర్తుచేశారు. గుంపుల వద్ద చెక్‌డ్యామ్ సహజంగా కూలలేదని, స్థానిక రైతులు 'పేల్చారు' అని చెబుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఇసుక మాఫియాకు పెత్తనం పెరిగి, వేల కొద్దీ లారీలు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆరోపించారు. రైతుల ఫిర్యాదులు, ప్రజల వేదనలు ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.పెద్దపల్లిలో ఇటీవల జెలిటిన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఘటనలను ప్రస్తావించిన హరీశ్‌రావు, "వారిపై వెంటనే చర్యలు తీసుంటే నేటి గుంపుల చెక్‌డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకపోయేది" అని అన్నారు. మూడు రోజులు గడిచిన తర్వాత కూడా దోషులను పోలీసులు పట్టుకోకపోవడం, మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకెళ్తున్న నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి?" అంటూ ప్రశ్నించారు.ఎండాకాలం రాకముందే గుంపుల చెక్‌డ్యామ్‌ను తిరిగి నిర్మించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'కేసీఆర్ కట్టుడు, కాంగ్రెస్ కూలగొట్టుడు" అంటూ ప్రభుత్వంపై ఫైర్ అయిపోయిన హరీశ్‌రావు, రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను ధ్వంసం చేస్తున్న నిందితుల నుండి రూ.24 కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక మాఫియా అల్లరిపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# అయోధ్యలో రామమందిర ధ్వజారోహణ

## కొత్త యుగ ప్రారంభం: సీఎం యోగి ఆదిత్యనాథ్



అయోధ్య, 25 నవంబర్ : శ్రీ అయోధ్య ధామ్‌లో భవ్య రామమందిర శిఖరంపై జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం కొత్త యుగాన్ని ప్రారంభించిన ఘట్టమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్‌ఎస్‌ఎస్ సర్సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ చేతులతో ధ్వజారోహణ జరుగగా, కార్యక్రమం ఆధ్యాత్మికతతో, ప్రత్యేకతతో నిర్వహించబడింది. ధ్వజారోహణను యోగి ఆదిత్యనాథ్ "యజ్ఞం ముగింపు కాదు, నూతన యుగారంభం"గా వర్ణించారు. భారత దేశం అంతర్జాతీయ వేదికపై పొందుతున్న గౌరవం, సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఈ కార్యక్రమం ప్రతీకగా నిలుస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రపతి ఆనందీబెన్ పటేల్, రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షుడు నృత్యగోపాల్ దాస్, కోశాధికారి స్వామి గోవింద్ దేవగిరి మహరాజ్ వంటి ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం జరిగింది. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక చైతన్యం, ధర్మపునరుద్ధరణకు అయోధ్య మరోసారి కేంద్రబిందువుగా నిలుస్తోందని యోగి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ "రామరాజ్యం పునర్నిర్మాణానికి ఇది శుభసంకేతం" అని అన్నారు. రామమందిర నిర్మాణం ఒక భౌతిక నిర్మాణమే కాక, భారత ఆత్మను ప్రతిబింబించే మహత్తర ఘట్టమని యోగి ప్రస్తావించారు. రామమందిర నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రతి కర్మయోగి, సన్యాసి, సేవకుడు, ఇంజినీర్లు, కార్మికులు, భక్తులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కోట్లాది రామభక్తుల ఆశయాలు నెరవేరిన రోజు ఇదని, రామనామ గానం దేశమంతా మార్మోగుతోందని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. "జయ జయ శ్రీరామ్" నినాదాలతో అయోధ్య ధామ్ పుణ్యక్షేత్రం సందడి చేసినట్లు అధికారులు తెలిపారు.

# రేవంత్‌పై కేటీఆర్ విమర్శల వర్షం



**హైదరాబాద్, 25 నవంబర్** తెలంగాణ ప్రభుత్వ హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రమైన విమర్శలు చేశారు. 9,292 ఎకరాలను ధారాదత్తం చేసేందుకు తీసుకొచ్చిన హిల్ట్ పాలసీ ప్రజల భవిష్యాన్ని తాకట్టు పెట్టే పథకమని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఈ పాలసీ ద్వారా "ఒక్క దెబ్బతో అదానీ, అంబానీలను కూడా క్రాస్ చేయాలని చూస్తున్నాడు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులు, సామాన్య ప్రజల భవిష్యత్తుపై ప్రభావం పడే నిర్ణయాలను ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకుంటోందని ఆయన మండిపడ్డారు. గత 50-60 ఏళ్లుగా 21 పారిశ్రామిక వాడలు సంప్రదాయంగా హైదరాబాద్ పరిధిలో ఏర్పడ్డాయని, ప్రజల నుంచి తీసుకున్న భూములను పరిశ్రమలకు అందించడమే లక్ష్యమై ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడు అదే భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు నిర్మించేందుకు ఉపయోగించుకోవాలని అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం కాలంలో వచ్చిన రెగ్యులరైజేషన్ అభ్యర్థనలపైనా పరిశ్రమలే ఉ ండాలని, కాలుష్య రహిత రంగాలు మాత్రమే అనుమతించాలని స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేశామని చెప్పారు. అందుకే గ్రిడ్ విధానాన్ని తీసుకొచ్చామని వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా ప్రయోజనాల కోసం మొత్తం భూములను ధారాదత్తం చేయాలని చూస్తోందని కేటీఆర్ ఆరోపించారు. హిల్ట్ పాలసీ క్రింద లక్షన్నర రూపాయల విలువ గల స్థలాలను 10 వేల రూపాయల చెల్లింపుతోనే ఇచ్చే విధానం అవినీతి పథకానికి నిదర్శనమని ఆయన అన్నారు. రేవంత్ అనుయాయులు, బంధువులు ఇప్పటికే ఆ భూములపై ఒప్పందాలు చేసుకున్నట్లు తన వద్ద సమాచారం ఉందని చెప్పారు. పారిశ్రామిక వాడల విలువైన భూములను అమ్మేసి నాలుగు%-%ఐదు లక్షల కోట్ల భారీ కుంభకోణానికి పునాది వేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. "మరి ఈ ఆస్తులు రేవంత్ మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని సంపదలు అవుతాయి" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ వనరులను కాపాడుకోవడం విద్యార్థుల బాధ్యత కూడా అని కేటీఆర్ పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి, ఒప్పందాలు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా అమలు చేయలేదని అన్నారు. ముస్లింలకు బడ్జెట్‌లో నాలుగు వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి, వాటిని అమలు చేయకుండా మోసం చేశారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన బీసీ హామీలుగూడా నెరవేర్చలేదని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచడానికి కోర్టు అడ్డుపడినా, మిగిలిన హామీలను ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణను బీఆర్ఎస్ ఎంత ప్రేమతో కాపాడిందో ఏ పార్టీ చేయలేదని, ఇప్పుడు అదే తెలంగాణను రేవంత్ ప్రభుత్వం అరాచకాలతో దెబ్బతీస్తోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. విద్యార్థులు కాంగ్రెస్ పాలనపై రణభేరి

## డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలనా సమయంలో ప్రమాదం



-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు తృటిలో తప్పిన ప్రమాదం...

-ఫ్లోరింగ్ కుంగిపోవడంతో అధికారులు ఆందోళన...

-అప్రమత్తంగా స్పందించిన స్థానిక నాయకులు...

**వేములవాడ, 25 నవంబర్ :** ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు మంగళవారం ఉదయం తృటిలో పెను ప్రమాదం తప్పింది. వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనుల పురోగతిని పరిశీలించేందుకు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆది శ్రీనివాస్ అక్కడికి వెళ్లారు. గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఫ్లోరింగ్ కుంగిపోవడంతో ఉన్న అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఆకస్మిక పరిణామంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రమాద సమయంలో సమీపంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వేగంగా స్పందించి, ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఫ్లోరింగ్ స్థితి, నిర్మాణ నాణ్యతపై వెంటనే నిర్వాహకులు విచారణ ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆది శ్రీనివాస్ ఆదేశించారు. ప్రజల కోసం నిర్మించే ఇళ్ల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ, భవన నిర్మాణ ప్రమాణాలను కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ రహిత

# రుణాల భారీ పంపిణీ



**హైదరాబాద్, 25 నవంబర్** మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున వడ్డీ రహిత రుణాల పంపిణీ చేపట్టింది. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ఏడు మండలాల్లోని స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తూ మొత్తం రూ.304 కోట్ల రూపాయల రుణాలు విడుదల చేసినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్‌లోని ఏడు మండలాల్లో మొత్తం 5,329 మహిళా సంఘాలకు రూ.5 కోట్లు 66 లక్షలు 16 వేల రూపాయల వడ్డీ రహిత రుణాలు అందించినట్లు వివరించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో వేలాది మహిళలు పాల్గొన్నారు. మహిళల ఆర్థిక స్థిరత్వం పెంచేందుకు ప్రభుత్వ పథకాలు మరింత ఉపయోగకరంగా రూపొందించబడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మండలాల వారీగా రుణాల పంపిణీ వివరాలు ప్రకటించారు.ఎల్కతుర్తి మండలంలోని 775 సంఘాలకు రూ.74.42 లక్షలు, భీమదేవరపల్లి మండలంలోని 867 సంఘాలకు రూ.85 లక్షలు 16 వేల రూపాయల చెక్కులు అందజేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

## బెజ్జంకి మండలంలోని 681 సంఘాలకు గాను 72 లక్షల రుణాలు మంజూరు

**బెజ్జంకి,నవంబర్ 25 మన వార్త రిపోర్టర్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ఒకేసారి స్వశక్తి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని 681 స్వశక్తి మహిళా సంఘాలకు 72 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును మార్కెట్ కమిటీ చేర్మెన్ పులి క్రిష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపి మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని, 18 సంవత్సరాల పైన ఉన్నవారందరూ మహిళా సంఘాల్లో చేరాలని, ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పరుశురాములు, బెజ్జంకి మండల సమాఖ్య అధ్యక్షురాలు రేవోజు శైలజ, వివో అధ్యక్షులు స్వరూప,శోభ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటను సందర్శించిన జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్

**కొడిమ్యాల:నవంబర్ 25 మన వార్త ప్రతినిధి** జిల్లా ఉద్యాన అధికారి G. శ్యామ్ ప్రసాద్ మరియు



జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ ఆధ్వర్యం లో కొండాపూర్ గ్రామంలోని వెంకటి ఆయిల్ పామ్ తోటను సందర్శించి తగు సూచనలు చేశారు. మొక్కల చుట్టూ తేమ , గడ్డి మొలవకుండా ఆర్గానిక్ ముల్చ్ ల చెట్టు మట్టలు, ఉనక వేసుకోవడం జరిగింది. ఆయిల్ పామ్ లో అంతర్ పంట గ పసుపు, అల్లం పంటలు వేసుకోవడం జరిగింది. ఆయిల్ పామ్ లో అంతర్ పంట వేస్తూ, వినూత్న పద్ధతిలో మల్చింగ్ చేస్తున్న రైతు వెంకట్ నీ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కోహెడ మండలానికి కోటి 18 లక్షల వడ్డీ లేని రుణాలు మంజూరు

**-మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపిన మహిళా సంఘాలు...**

**కోహెడ, నవంబర్ 25( మన వార్త రిపోర్టర్ )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం



ఒకేసారి స్వశక్తి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని 964 స్వశక్తి మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అట్టి చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల వారు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ

**మల్యాల, నవంబర్ 25(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలం ముత్యంపేట, కొండగట్టు మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఇందిరా



మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి -తెలంగాణ ప్రగతి అనే నినాదంతో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వీటిని పంపిణీ చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమములో మండల సీసీ మల్లేశం, మహిళ సమాఖ్య సంఘ అధ్యక్షులు సంత అన్విత రెడ్డి , గుర్రం లావణ్య గౌడ్, పొనుగంటి గంగ, సుధ, ఆకుల సుమలత, ఆకుల లత, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిది...


**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్...**

**చేగుంట నవంబర్ 25 ( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామానికి చెందిన నర్రవుల లచ్చవ్వకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 24 వేల రూపాయల చెక్కును చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు, ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కొండాపూర్ గ్రామానికి చెందిన లచ్చమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు వచ్చేందుకు కృషిచేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చేరుకు శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ మాజీ ఉపసర్పంచ్ రమేష్ గుప్తా, మహేష్, చేగుంట మండల కాంగ్రెస్ నాయకులు ఆయిత పరంజ్యోతి, యువజన కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, ఎస్టీ సెల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్.

## పెబ్బేరు బస్టాండ్ ఆవరణలో రోడ్డు మరమ్మతులు...



**పెబ్బేరు.నవంబర్ 25(మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు బస్టాండ్ ఆవరణలో రోడ్డు మరమతు పనులను మంగళవారం చేపట్టినట్లు ఆర్టీసీ కంట్రోలర్ రాములు తెలిపారు. గత కొంతకాలంగా బస్టాండు లోపలికి బస్సులు వెళ్లాలంటే గుంతల రోడ్డు గా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల భారీగా వర్షాలు రావడంతో గుంతలు గుంతలుగా ఏర్పడి బస్సులతో పాటు ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని వనపర్తి డిఎం దృష్టికి తీసుకెళ్లగా తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. దీంతో ఆర్టీసీ డిప్యూటీ ఇంజనీర్ ప్రసాద్, గుత్తేదారుతో జెసిబి ద్వారా పనులు చేపట్టినట్లు కంట్రోలర్ ఎస్.రాములు తెలిపారు. గుంతల వద్ద కంకర మట్టి పోసి చదును చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ లో శాశ్వత రోడ్డు పనులు చేపడతామని, వీటికి నిధులు కూడా మంజూరైనట్లు ఆయన తెలిపారు. అప్పటివరకు తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేశారు. రోడ్డు బాగు కావడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం...



**చిన్న శంకరంపేట నవంబర్ 25( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,అదనపు కలెక్టర్ నగేష్ తో హాజరయ్యారు. ఈ సందర్బంగా మెదక్ జిల్లాకు సంబంధించి 30 కోట్ల రూపాయలు నియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 88 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చిన్న శంకరంపేట మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నదని, ఇందుకుగాను మంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందేనని. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నదని. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందన్నారు. మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించిందని. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, రామయంపేట, నిజాంపేట, చిన్న శంకరంపేట, ఏపీఎంలు ఇందిరా, అశోక్, రాములు, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, పోతరాజు జనార్ధన్, గోపాల్ రెడ్డి, సిద్ధిరాములు, పుల్లారావు, సుధాకర్, మోహన్ నాయక్, రాజా సింగ్, రాంచంద్రం, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 25 మన వార్త :** జీహెచ్ఎంసీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలను అధికారులకు వివరించారు. మల్కాజ్గిరి పరిధిలో అత్యవసరంగా పూర్తి చేయాల్సిన అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు వినాయక్‌నగర్ డివిజన్‌లోని జె.కె. కాలనీలో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి ఆమోదం సంబంధిత వినతి పత్రాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ (ఐఏఎస్) ఆర్.వి. కర్ణన్ కి వ్యక్తిగతంగా అందజేశారు. జీహెచ్ఎంసీ మీడియా పాయింట్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, హైదరాబాద్ పరిసర పారిశ్రామిక వాడల భూములను అమ్మకానికి పెట్టిన హెచ్ఐఎల్ టి పి పాలసీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 5 లక్షల కోట్ల విలువ గల 9,292 ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముతూ. దేశ చరిత్రలోనే అతిపెద్ద భూస్కాంను తెరలేపినట్లు ఆరోపణ ప్రజల ఆస్తులను మాఫియాలకు అప్పగిస్తున్న ప్రభుత్వం విధానాలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యేలు ఈ నిరసనలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్‌కి వికలాంగుల సంఘాల వినతి పత్రం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 25 మననవంబర్ 25 మన వార్త :** మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ శ్రీమతి జాకీయా సుల్తానాకి, వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ డిసేబుల్ సొసైటీ ఆధ్వర్యంలో వినతి పత్రం




అందజేయడం జరిగింది. డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించాలి. ఆర్.కె.పురం గ్రౌండ్‌లో జరుగనున్న దివ్యాంగుల ఆటల పోటీలకు డిప్యూటీ కమిషనర్ తప్పక హాజరు కావాలి. మల్కాజిగిరిలో దివ్యాంగుల కోసం సేవ చేస్తున్న వారిని గుర్తించి, ప్రభుత్వం తరపున వారికి సన్మానం ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ డిసేబుల్ సొసైటీ అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్,ఆఫ్తాబ్ అహ్మద్, పెంటమ్మ, మాస్తాన మరియు ఇతర సభ్యులు వికలాంగుల సంక్షేమం కోసం నిర్వహించిన ఈ వినతి కార్యక్రమం లో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సంఘాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించిన విజయ ఆనంద్...




**చిన్న శంకరంపేట నవంబర్ 25( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో పాఠశాల ప్రిన్సిపల్ వాణి ఆధ్వర్యంలో బ్యాంకు లావాదేవీలపై స్థానిక బ్రాంచ్ మేనేజర్ విజయ ఆనంద్ అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకింగ్ సంబంధించిన క్విజ్ పోటీలు, పోస్టర్ మేకింగ్, స్లొగన్స్ రైటింగ్, వంటి పోటీలు నిర్వహించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను అందజేశారు, ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ విజయ ఆనంద్ మాట్లాడుతూ బ్యాంకుల యొక్క లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన అవసరమని, ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వాణి, ఉపాధ్యాయురాలు పూనం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు...

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**



**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు సోమ రాధా ఫంక్షన్ హాల్ రాయిగిరి లో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి , జాతీయ గీతాన్ని ఆలపించారు. మహిళా సభ్యులను ఉద్దేశించి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో అక్టోబర్ 2024 నుండి మార్చి , 2025 వరకు 3,772 స్వయం సహాయక సంఘాలకు మహిళలకు 566.86 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ చీరలను స్వయం సహాయక సంఘాల మహిళల కే కాకుండా , అర్హులైన మహిళలందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటున్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ వడ్డీకి లేని రుణాలు , ఇందిరమ్మ చీరలు ఒక పండగ వాతావరణంలో జరుపు కుంటున్నామన్నారు. ప్రతి మహిళ ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలని ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. మహిళలకు గృహజ్యోతి , ఉచిత బస్సు సౌకర్యం , ఇందిరమ్మ ఇండ్లు , 500 లకే వంట గ్యాస్ సిలిండర్ , ఆరోగ్య శ్రీ కింద పది లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 566.86 వడ్డీ లేని రుణాల చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తి , మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , మండల మహిళా సమైక్య అధ్యక్షులు , స్వయం సహాయక మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల పట్ల ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పని చేయాలి...



**-విధులు సక్రమంగా నిర్వహించని వారిపై చర్యలు తప్పవు...**
**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఉద్యోగి ఎన్నికల విధుల పట్ల అలసత్వం వహించరాదని , అలసత్వం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమమునకు ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని , హాజరు కాని వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఎలక్షన్ విధుల ఎవ్వరికి మినహాయింపులు ఉండవని , ఎలక్షన్ విధుల నుండి మినహాయింపుల కోసం సంప్రదింపులు జరిపిన , ఒత్తిడి చేసినా అట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని , సిబ్బంది అందరు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

## డిసిసి ని కలిసిన మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్...



**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లాకు నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన భువనగిరి మాజీ ఎంపీపీ భువనగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్ తన అనుచరులతో కలిసి మంగళవారం రోజు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని , అట్టి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ , భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ , యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చందు క్యాసగళ్ల , అన్నంపట్ల బాలస్వామి , అరుణ్ , రాజేష్ , జెశ్వంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## హింస వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ....




**-మహిళలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి...**
**-జిల్లా న్యాయస్థానం కార్యదర్శి వి. మాధవి లత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు జిల్లా న్యాయస్థానం సంస్థ కార్యదర్శి వి. మాధవిలత భువనగిరిలోని జె జె బి హాలులో అంగన్వాడీ ఉపాధ్యాయులు , వర్కర్స్ , సఖి కేంద్రం సభ్యులు , జిల్లా బాల సంరక్షణ యూనిట్ , ఇతరులకు మంగళవారం మహిళలపై హింస వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా నేడు ఈ విజ్ఞాన నాగరిక సమాజంలో మహిళలు ఎన్నో సింహాలను ఎదుర్కొంటున్నారని అవి పనిచేసే చోట లైంగిక వేధింపులు , గృహహింస , వరకట్నం , స్త్రీలపై వివక్షత , బాలికలపై వేదింపులు , ఈవ్ టీజింగ్ , సోషల్ మీడియా ద్వారా వేదింపులు , బాలికా వివాహాలు ఎన్నో రకాల హింసలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇట్టి హింసాధోరణితో ఎవరైనా మహిళలపై అకృత్యాలు చేసినట్లయితే వాటికి సంబంధించిన చట్టాలు , ఆ చట్టాల పరిధిలో నేరాలు చేసినట్లయితే శిక్షలు అంశాలపై పి పి టి ద్వారా విశదీకరించారు. అంతేకాక మహిళలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ మహిళా అభ్యుదయమే దేశాభ్యుదయమని , మహిళలు చట్టాలపై చైతన్యం పొందాలని తద్వారా వారి సేవలను ప్రభావంతంగా ప్రజలకు అందచేయటం జరుగుతుందని తెలిపారు. భువనగిరి సిడిపిఓ శైలజ మాట్లాడుతూ ప్రజలకు పట్టణ , గ్రామ స్థాయిలో ప్రజలకు దగ్గరగా అంగన్వాడీ ఉపాధ్యాయినిలు , వర్కర్స్ దగ్గరగా ఉంటారని చట్టాలపై అవగాహన పెంచుకుంటే తద్వారా వారిని సంప్రదించే వారికి కూడా న్యాయ సేవ సంస్థ ద్వారా న్యాయ సేవలు అందించవచ్చని తెలిపారు. సహాయ న్యాయ సహాయ న్యాయవాది ఎస్. సాయిశ్రీనివాస్ బాధితులకు లభించే నష్టపరిహారం , న్యాయ సేవ సంస్థ , పోలీసు , సంక్షేమ శాఖల పాత్ర , ఇట్టి పథకంలో బాధితుల అర్హతలు , దరఖాస్తు చేసుకునే విధానం అంశాలపై పి పి టి ద్వారా విశదీకరించారు. సార్ప్ ఎన్. జి. ఒ డా. ప్రమీల మాట్లాడుతూ పనిచేసే చోట లైంగిక వేధింపులు మహిళలు ఎదుర్కొంటున్న సమస్య అని దీనిపై అవగాహనే కాకుండా వారికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని తమ సంస్థ మహిళా హక్కులు కాపాడటంలో కృషి చేస్తుందని తెలిపారు. సఖి కేంద్రం సెంట్రల్ అడ్మిన్ విన్ని మాట్లాడుతూ సఖి కేంద్రంలో బాధిత మహిళలకు అన్ని సేవలు అందించటమే కాకుండా భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సార్ప్ ఎన్ జి ఒ తయారుచేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ , వర్కర్స్ , డి సి పి యు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి డివైడర్ ని ఢీ కొట్టిన కారు




**-ఇద్దరు యువకులకి స్వల్ప గాయాలు...**

**బెజ్జంకి,నవంబర్ 25 (మన వార్త రిపోర్టర్)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లా లాపూర్ స్టేజ్ వద్ద రాజీవ్ రహదారిపై మంగళవారం ఉదయం హైదరాబాదు నుండి కరీంనగర్ వెళ్తున్న కారు అదుపు తప్పి గాగిల్లపూర్ స్టేజ్ వద్ద స్టేజ్ డివైడర్ ని ఢీ కొట్టింది.కారులో ఉన్న ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు అతివేగం ప్రమాదానికి కారణమని తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 150 సంవత్సరాల క్రితం దేవాలయానికి ధూప దీప నైవేద్యం కు ప్రభుత్వం ఆర్థిక సాయం

**మధిర, నవంబర్25( మన వార్త):** మధిర మండలం తొండల గోపవరం గ్రామంలో గత 150 సంవత్సరాలుగా అతి పురాతన దేవాలయంగా ఉన్నటువంటి అభయాంజనేయ స్వామి దేవాలయం ను ధూప దీప నైవేద్యం గా ఎండోమెంట్ నుండి అనుమతులు రావడానికి విశేష కృషి చేసిన మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు తొండల గోపవరం



గ్రామ భక్తులు పెద్దలు మరియు మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేసినారు ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా గ్రామస్తులు సహకారంతో అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిత్య పూజలు జరుగుతుండేవి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండడంవల్ల గ్రామస్తులకు అది కష్టతరంగా మారుతున్న తరుణంలో భట్టి విక్రమార్కకృషితో నేడు ధూపదీప నైవేద్యం కింద ఆర్డర్ రావడం తో సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు, ఈరోజు తొలి అభిషేకంగా మల్లు భట్టి విక్రమార్కకుటుంబానికి వేద పండితులు నరసింహమూర్తి, ద్వారా అర్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇక నిత్య ధూప దీప నైవేద్యం కు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, మండల కిసాన్సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి ,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ ,గ్రామ పెద్దలు నల్లమల గాంధీ ,వాసిరెడ్డి రవికుమార్, వాసిరెడ్డి కోటేశ్వరావు వాసిరెడ్డి వెంకటరావు, నల్లమల బాబురావు, నల్లమల రామ్మోహన్రావు, చేబ్రోలు కృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి ,వి పిచ్చయ్య ఖమ్మంపాడు మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముvvా వెంకయ్య బాబు, ములుగు బ్రహ్మచారి ,జంగాల వెంకటనారాయణ ,అంగడాల భాస్కర్ రావు, బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య ,బోబ్బిళ్ళ రాంబాబు, చేబ్రోలు లోకేష్ ,వాసిరెడ్డి సాయి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మచ్చ బొల్లారం ఎంజీ నగర్‌లో మహాత్మా గాంధీ విగ్రహం నిర్లక్ష్యం



**-అధికారులు రాజకీయ నాయకుల వైఖరిపై స్థానికుల ఆగ్రహం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, నవంబర్ 25 మన వార్త :**అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ మచ్చ బొల్లారం ఎంజీ నగర్ లాస్ట్ బస్ స్టాప్ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం గత కొన్నినెలలుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. మహాత్మా గాంధీ యొక్క విగ్రహానికి సాధారణంగా ఉండే చేతిలో కట్టే కూడా లేకపోవడం స్థానిక ప్రజలను తీవ్రంగా కలచివేసింది.ప్రాంత ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, అధికారులు, జిహెచ్ఎంసి సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు సహా ఏ రాజకీయ పార్టీకి చెందిన నాయకులు కూడా సమస్యపై కనీస స్పందన చూపకపోవడం ప్రజల్లో అసంతృప్తి రేకెత్తిస్తోంది.గాంధీ జయంతి రోజులకే గౌరవం? తర్వాత మర్చిపోవడం?జాతీయ పండుగల రోజున మాత్రమే గాంధీ విగ్రహం వద్ద పూలు చల్లి ఫోటోలు తీసుకుంటారు. ఆ రోజులు గడిచిన వెంటనే మళ్లీ నెలలకొద్దీ విగ్రహం దెబ్బతిన్నట్టే ఉండిపోతుంది. నాయకులు కూడా ఇక్కడి పరిస్థితిని చూసినా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విగ్రహం చుట్టూ శుభ్రత లేమి పరిస్థితి మరింత అధ్వాన్నం విగ్రహం వద్ద ప్రస్తుతం కర్ర లేకుండా ఖాళీ చేతితో కనిపిస్తున్న గాంధీ విగ్రహం

## మహిళల ఆత్మ గౌరవానికి ప్రతికగా ఇందిరమ్మ చీరల పంపిణీ...

**-చీరల పంపిణీ కార్యక్రమం నీళ్ళుపశులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**

**పెబ్బేరు.నవంబర్25 (మన వార్త ప్రతినిధి)** రాష్ట్రంలో ఉన్న మహిళలను మహారాణులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని వల్లపురెడ్డి పంక్షన్ హాల్ లో పెబ్బేరు,




శ్రీ రంగాపురం మండలాల మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేశామని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. బస్సులకు మహిళలను యజమానులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు.ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పారు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ...ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను అందజేస్తుందని చెప్పారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు.అదేవిధంగా నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన విధంగానే పెబ్బేరులో సైతం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదినీ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి,మాజీ ఎంపీపీ పద్మ వెంకటరమణ,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, బి.రాంచంద్రారెడ్డి,గంధం రంజిత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,పెబ్బేరు పట్టణ మాజీ సర్పంచ్ అక్కి సుశీల,కౌన్సిలర్ అక్కమ్మ, సురేందర్ గౌడ్, బూరమోని రాములు యాదవ్,యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,తాసిల్దార్ మురళి గౌడ్, ఏపిఎం శ్రీనివాస్ ఏపీఎం శ్రీనివాస్ మరియు మండల నాయకులు,మహిళా సమాఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వడ్డీ లేని రుణాలు మంజూరు...

**-మండలంలోని 907 మహిళా సంఘాలకు 97 లక్షల రూపాయల చెక్కు పంపిణీ...**

**ఇల్లంతకుంట,నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్వశక్తి మహిళా సంఘాల అభివృద్ధికి మంగళవారం వడ్డీ లేని రుణాలను మంజూరు చేసింది.ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గంలోని 4,931




స్వయం సహాయక సంఘ సభ్యులకు 5 కోట్ల 4 లక్షల రూపాయలు మంజూరు చేయగా,ఇల్లంతకుంట మండలంలోని 907 స్వశక్తి మహిళా సంఘాలకు 97 లక్షల రూపాయల చెక్కులు మంజూరైనాయి.అదనంగా,మండలానికి లోన్ బీమా 22 సభ్యులకు 1 కోటి 59 లక్షలు మంజూరైనవి.మంజూరైన సందర్భంగా మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మంగళవారం రోజున మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం.ప్రభుత్వం మహిళలకు అండగా ఉండి,ఫ్రీ బస్సు సౌకర్యాలు,వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం వంటి సహాయాలను అందిస్తోంది.మహిళలకు ఆర్థికంగా స్వయం ఆధారపడటానికి,కుటుంబాన్ని,జీవితాన్ని,జీవనోపాధిగా చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడే అవకాశం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య,ఏబీఎన్ లత మంగేశ్వరి,కార్యదర్శి కే,మమత,కోశాధికారి సరస్వతి,ఒబిన్,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పుస్తక బహూకరణ కార్యక్రమం

**–ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆహ్వానించిన బహుజన సేన నాయకులు జింక శ్రీధర్...**



**వేములవాడ నవంబర్ 25 (మన వార్త)**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26 బుధవారం రోజున బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని రాజ్యాంగ పుస్తకాల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆహ్వానించారు ఈ సందర్భంగా బహుజనసేన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై అవగాహన పెంచడం కోసం, విద్యార్థి దశ నుంచేలే భారత రాజ్యాంగాన్ని పాఠ్య పుస్తకంలో చేర్చాలని కోరుతున్నామని, భారత రాజ్యాంగం పట్ల ప్రతి పౌరులు అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బహుజనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కీ సాగర్, అక్కి సునీల్, నేదూరి రాజు, అలువాల రాము, నేదురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమం

**–ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆహ్వానించిన బహుజన సేన నాయకులు జింక శ్రీధర్...**



**వేములవాడ నవంబర్ 25 (మన వార్త)నవంబర్ 26** బుధవారం రోజున రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో రాజ్యాంగ పుస్తకాల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆహ్వానించిన బహుజన సేన నాయకులు జింక శ్రీధర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగం పై అవగాహన పెంచడం కోసం, దేశ ప్రజల అవసరాలు తీర్చే భారత రాజ్యాంగాన్ని దేశ దేశ ప్రజలందరూ చదవాలని, భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా ప్రజలు రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోలా రాజు, ప్రశాంత్, సాగర్, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్

**–మూలవాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు, ప్రధాన రహదారి విస్తరణ, డబుల్ బెడ్ రూం నిర్మాణాల పరిశీలన..**

**–అధికారులకు సూచనలు...**

**–భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కులు చెల్లింపు...**



**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 25** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ. 5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు.అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు.భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు. భీమేశ్వర ఆలయంలో పూజలు భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇంచార్జి కలెక్టర్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ ను ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు

**–రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, మద్యం సేవించి వాహనాలు నడుపుతే జరిమానాలు, జైలు శిక్షలు తప్పవు...**



**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 25** జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని,ప్రజాశాంతి భద్రత,రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ....జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచడం జరిగిందని.ఇందులో భాగంగా గడిచిన సంవత్సర కాలంలో 3740 మ%శీ%దిపై పెట్టి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రదేశాలపై సమాచారం సేకరిస్తున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి మరింత సమర్ధవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని క్రమం తప్పకుండా గుర్తించడంతో పాటుగా పెట్రో కార్స్,బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది బహిరంగ ప్రాంతాలలో మద్యం సేవించే ప్రాంతాల్లో నిఘా కఠినతరం చేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిధిలో ప్రతి రోజుల వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదని,గడిచిన ఏడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 10980 మంది పట్టుబడ్డారని, వారికి జరిమానాలు విధించడం జరిగిందని,260 మందికి జైలు శిక్షలు విధించడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని, జిల్లాలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటుగా,మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

**–వేములవాడ, సిరిసిల్లలో రూ. 8 కోట్ల 12 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 25** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు.జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ. 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కింద 200 యూనిట్ల అందిస్తుండగా, జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 20 లక్షల 59 వేల 816 బిల్లులు జారీ చేసి, రూ. 84 కోట్ల 80 లక్షల బిల్లులు మాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన రెండవ రోజు నుండే రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 3 కోట్ల 42 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేయగా 131 కోట్ల 83 లక్షల రూపాయలు మహిళలకు ఆదా అయిందని విప్ వెల్లడించారు.వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు మొదలు పెట్టామని, జిల్లాలో దాదాపు రూ. 700 కోట్లకు పైగా నిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు శంకుస్థాపన చేశారని వెల్లడించారు. మూలవాగు పై బ్రిడ్జి, ఆలయం నుంచి రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయిస్తున్నామని విప్ పేర్కొన్నారు.మహిళల ఆర్థిక ప్రగతితో..మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18– 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15–18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, ఇప్పటిదాకా 112 మందికి రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, ఐదుగురికి రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెంది ఉన్నత స్థానాలకు ఎదగాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మన్ రాములు నాయక్, తిరుపతి, రాజు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలా ఆర్థిక ఎదుగుదలకు పటిష్ట చర్యలు...



**మధిర,నవంబర్25( మన వార్త):** మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ,వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం మధిర మండల పరిధి దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో మధిర నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంపిణీ చేశారు.మధిర నియోజక వర్గంలో ఉన్నా 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు.మంగళవారం జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి.లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణి చేశామని తెలిపారు.మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు.2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం,500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా,ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా,డిఆర్డిఓ సన్యాసయ్య,ఖమ్మం ఆర్డీవో నరసింహారావు,మధిర మండల తహశిల్దారు రాంబాబు,మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు,ఆత్మా కమిటి చైర్మన్ కర్నాటి కోటేశ్వరరావు,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం శెట్టి కిషోర్, రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు,మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగు పై దృష్టి సారించాలి



**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 25** రైతులు ఆయిల్ పామ్ పంట సాగు పై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. బోయినపల్లి తహసీల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతిలో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆరా తీశారు. అనంతరం స్తంభంపల్లి, అనంతపల్లి, కోరెం, తడగొండ, బోయినపల్లి, కొదురుపాక, మాన్వాడ, ఇల్లంతకుంట మండలం పొత్తూర్, గాలిపెల్లి, ముస్కానిపేట, అనంతారం, పెద్దలింగాపూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దానితో ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. సమీపంలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## మహిళలపై హింస నివారణ పక్షోత్సవాలు...

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 25** నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు మహిళా హింసపై మహిళలపై జరుగుతున్న జెండర్ బేస్డ్ వయిలెన్స్, నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క, ఆదేశించారు. ప్రపంచ దేశాలు సైతం మహిళలపై జరిగే హింసను అరికట్టడం కోసం కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా నవంబర్ 25న స్త్రీలపై హింస వ్యతిరేక దినోత్సవం నిర్వహించబడుతుంది. దీనిలో భాగంగా పితృస్వామ్య వ్యవస్థ మూలాలలో ఉన్నటువంటి అసమానతలు వివక్షను అంతం చేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ముఖ్యంగా పితృ సౌమ్య వ్యవస్థ దాని అవశేషాల ఫలితంగా స్త్రీలపై దౌర్జన్యం పెరిగిపోయింది. మహిళల పట్ల చిన్నచూపు అలవాడింది. శక్తి స్వరూపిణి ఆయన మహిళలపై వివక్ష బీజాలు నాటడం, బలహీనులని ముద్ర వేయడం జరిగింది. దాని వలన సమాజంలో మహిళలను చిన్న చూపు చూడడం పెరిగిపోయింది. ఇది ఎంత మాత్రం సమాజానికి మంచి పరిణామం కాదు మహిళలకు వారి హక్కులను అందించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి. వారిపట్ల గౌరవభావంతో మెలగాలి. ప్రస్తుతం మహిళలపై హింస జరగడం సాధారణం అన్న స్థాయికి చేరింది. ఇది సరైన భావన కాదు. సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమే. ఎవరి పైన కూడా హింస అనేటువంటిది ఆమోదయోగ్యం కాదు. కాబట్టి మహిళల పైన హింసను అంతం చేయడానికి అంతర్జాతీయంగా అన్ని సంస్థలు నడుము కట్టాయి. దానిలో భాగంగా ప్రజలలో , వారి అవగాహనలో మార్పులు తీసుకొని రావడానికి చట్టపరమైనటువంటి ఏర్పాట్లు చేయడం జరిగింది. రాజ్యాంగపరమైన రక్షణలో ఏర్పాట్లు చేయడం జరిగింది. వివిధ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక సాధికారికత కల్పించడం జరుగుతుంది. తద్వారా వివక్షను అంతం చేయడం జరుగుతుంది. కాబట్టి ముఖ్యంగా మహిళల పట్ల మహిళల హక్కుల పట్ల అసమానతలు పెరగడానికి కారణం పితృ స్వామి వ్యవస్థ, ఆర్థిక అసమానతలు, చట్టపరమైనటువంటి అవగాహన లేకపోవడం మద్యపానము డ్రగ్స్ సేవించడం. కాబట్టి మద్యపానం డ్రగ్స్ ను సేవించకుండా ఉ ండడం ద్వారా కుటుంబంలో శాంతిని ప్రశాంతతని పొందవచ్చు తద్వారా సమాజంలో ప్రశాంతత నెలకొంటుంది.. . ఈ సంవత్సరం డిజిటల్ హింసను అరికట్టడం అనే ముఖ్యమైన థీమ్ తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఉన్న సమాజంలో ఆన్లైన్ నేరాలు ఆన్లైన్ మోసాలు ఆన్లైన్ వేధింపులు పెరుగుతున్నాయి. కాబట్టి సమాజంలో అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు మరింత అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అలాగే పురుష భావజాలం లో మార్పులు తీసుకొని రావడానికి ప్రత్యేక కృషి చేయాలని... జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం సూచించారు ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, నషాముక్త భారత అభియాన్ కోఆర్డినేటర్ జనార్ధన్, లీగల్ ఆఫీసర్ అంజయ్య, ప్రిన్సిపల్ శాంతి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**–టి ఆర్ టి ఎఫ్ 80 వసంతాల విద్యాసదస్సును విజయవంతం చేయాలి...**

**తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్...**



**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 25** ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపుతాయని ఆశిస్తున్నామని అలా కాని పక్షంలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ గౌడ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. నేడు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోనీ జెడ్ పి హెచ్ ఎస్ ఎల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాలలో టి ఆర్ టి ఎఫ్ 80 వసంతాల విద్యాసదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ... ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నిబంధనను సవరించడానికి అందుకుగాను ఏన్సిటీఈ నిబంధనలను సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, టెట్ అంశంపై ఇప్పటికే టిఆర్టిఎఫ్ సంఘ పక్షాన సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశామని పేర్కొన్నారు. టిఆర్టిఎఫ్ సంఘం జాతీయ స్థాయిలో కూడా ఐఫియా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామని, డిసెంబర్ 11న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ లోపునే కేంద్ర ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. 1944 లో ఉమ్మడి రాష్ట్రంలో ఏ పి టి ఎఫ్ గా స్థాపించబడి, రాష్ట్ర అవతరణ అనంతరం టిఆర్టిఎఫ్ గా గుర్తింపు పొందిన, సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వ సంఘంగా ఉపాధ్యాయ, విద్యారంగసేవలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, సమస్యల పరిష్కారాలు, జీవోలు సాధించిన సంఘంగా 80 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభసందర్భంగా 80 వసంతాల అభ్యుదయోత్సవం పేరిట డిసెంబర్ 21 వ తేదీన హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి విద్యాసదస్సును ఘనంగా నిర్వహించనున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో ఉ పాధ్యాయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి, టీఆర్టీఎఫ్ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పులి ప్రవీణ్ కుమార్, కొనరావుపేట మండల అధ్యక్షుడు విష్ణు, ప్రధానోపాధ్యాయులు మనోహరాచారి, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రాజు, రవీందర్, దేవదాస్, తుకారం, దాసరి శ్రీధర్, చిరంజీవి, రాజలింగం, రెడ్డి రవి, మిట్టపల్లి లక్ష్మీనారాయణ, తారాచంద్, మిరియం, సువర్ణ వైదేహి,మంజుల, మాలతి,పద్మ ,కవిత, శారద ,జ్యోతి, అనూష, రాణి, ఉమారాణి, శ్రీకాంత్ ప్రశాంత్, రాజేష్ , రమేష్, శ్రీధర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఇందిరమ్మ చీరల పంపిణీ..



**చిన్న శంకరంపేట నవంబర్ 25( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండలంలోని పలు గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు చీరలను అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్ మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్ లు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందిన నాడే దేశం బాగుపడుతుందని మహిళ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సంజీవులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

**–బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు...**

**–ఆర్థిక సాయాన్ని అందచేశారు...**



**వెంకటాపూర్( రామప్ప) నవంబర్25 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్(రామప్ప)మండలంలోని పాలంపేట గ్రామంలోని యువజన నాయకులు–పోశాల.నాగరాజు తండ్రి పోశాల.కుమారస్వామి ఇటీవలకాలంలో మరణించగా,నాగరాజును కలిసి,పరామర్శించి,ఆర్థిక సాయం అందచేసి,ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి–కుంజా.సూర్య ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు–మారం.సుమన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్–బండి.శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి–వేముల.చంద్రాకర్ రెడ్డి,యూత్ జిల్లా కార్యదర్శి–నేపాల్ రావు,వెంకటాపూర్ మండల యూత్ అధ్యక్షులు–కట్టెకోళ్ల.వెంకటేష్,ములుగు మండల యూత్ అధ్యక్షులు–కుక్కల.నాగరాజు,యూత్ ఉపాధ్యక్షులు–కాసర్ల.రాజు,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్–బండి.మధు,గ్రామకమిటీ అధ్యక్షులు–జనగాం.నాగరాజు,మాజీ MPP–బుర్ర.సమ్మయ్య,సీనియర్ నాయకులు–వకుళాభరణం.శ్రీనివాస్,భేతి.సతీష్,పొనగంటి.రవి,యూత్ నాయకులు–తిరుపతి(మొండయ్య),నాంపల్లి.సుమన్,ఫరీద్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన హౌసింగ్ పిడి మాణిక్యం...



**నిజాంపేట నవంబర్ 25( మన వార్త ప్రతినిధి)**నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ,కల్వకుంట గ్రామాలలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం హౌసింగ్ పీడీ మాణిక్యం పరిశీలించడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి చాలా రోజులవుతున్నందున తలుపులు కిటికీలు దెబ్బతిన్నాయి. వాటిని రిపేర్ చేయించి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి వెంకటనర్సింహ రెడ్డి, హౌసింగ్ ఏఈ సంధ్య, కార్యదర్శి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో చలితో వణికే విద్యార్థులకు దుప్పట్లు...

**–గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా మాజీ ఎమ్మెల్యే రసమయి పంపిణీ...**



**ఇల్లంతకుంట,నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామ బీసీ హాస్టల్‌లోను,ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టళ్లలోను విద్యార్థిని%–%విద్యార్థులు తీవ్ర చలితో వణుకుతున్న పరిస్థితిని గుర్తించిన ప్రస్తుత సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ చేపట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం భాగంగా,మంగళవారం మానకొండూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నేతలతో కలిసి దుప్పట్ల పంపిణీ నిర్వహించారు.అనంతరం రసమయి మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థిని%–%విద్యార్థులకు నెలలు గడిచినా దుప్పట్లు,ప్లేట్లు,గ్లాసులు అందించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ మొద్దు నిద్రకు నిదర్శనమని విమర్శించారు.విద్యార్థులు చన్నీళ్ల స్నానాలు చేస్తూ చలిలో వణుకుతున్నారని,కొంతమంది హాస్టళ్లలో నేలపైనే పడుకోవడం వల్ల పాముకాటు ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు వెంటనే హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేయాలని కోరారు.అనంతరం ఇల్లంతకుంట మండల కేంద్రంలో అనారోగ్యంతో ఉన్న పలు కుటుంబాలను రసమయి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటపూర్(కె) గ్రామంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం...



**నిజాంపేట నవంబర్ 25( మన వార్త ప్రతినిధి )**నిజాంపేటమండల పరిధిలోని వెంకటాపూర్(కె) గ్రామ పంచాయతీ లో మంగళవారం గ్రామసభ నిర్వహించి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది .దీనిలో భాగంగా విజన్ ఎన్జీవో కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ సంజీవ్,గ్రామ ప్రత్యేక అధికారి రమ్య శ్రీ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రేమ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న,అంగన్వాడీ టీచర్లు అరుణ, యశోద, ఏఎన్ఎంఅర్చన,ఆశా వర్కర్ కవిత,ఫీల్డ్ అసిస్టెంట్ కైలాష్, పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్...



**నిజాంపేట నవంబర్ 25( మన వార్త ప్రతినిధి)**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారము మరియు దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులందరూ మన తెలంగాణలోని లభించే వివిధ రకాల గుడాలు, మిల్లెట్స్(చిరుధాన్యాలు) తో చేసిన ఆహార పదార్థాలు మొదలగు ఆరోగ్యకరమైన పదార్థాలను పాఠశాలకు తీసుకొని వచ్చారు.

## పలు గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టిన మహిళా సంఘాలు..



**నిజాంపేట నవంబర్ 25( మన వార్త ప్రతినిధి)**నిజాంపేట మండల కేంద్రంతోపాటు నగరం గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న చీరలను మహిళా గ్రూపులోని మహిళలందరికీ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్, మహిళ సంఘం సభ్యులు నందిని,భాగ్యలక్ష్మి, వర్ష, లాస్య, రజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్,దేవేందర్, రవి, సురేష్,మోహన్,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**కల్వకుర్తి నవంబర్ 25 మనవార్త ప్రతినిధి** మాజీ సర్పంచ్ ఎముకజంగయ్య బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రభుత్వం మోసం చేసిందని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. తీరా కొండ నాలుకకు మందేసి, ఉన్న నాలుకను ఊడగొట్టిన చందంగా బీసీ రిజర్వేషన్ల పరిస్థితి ఉందని అన్నారు. కల్వకుర్తిలో మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను నిట్టనిల వున మోసం చేశాయని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య దుయ్యబట్టారు. జీవో నెంబర్ 9 ద్వార బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి, జీవో నెంబర్ 46 ద్వార బీసీలను నట్టేట ముంచడంతో పాటు అసలు రిజర్వేషన్ కు ఎసరు వచ్చిందన్నారు. 2024 జనాభా లెక్కల ప్రకారం, గత ప్రభుత్వం మాదిరిగానే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రభుత్వం 23 శాతం బీసీలకు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15 శా తం, ఎస్టీలకు 12 శాతం, మిగిలిన శాతం మహిళ, జనరల్ కు కేటాయించడం జరిగిందని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామ పంచాయతీలు ఉండగా, 133 ఎస్టీలకు, 86 ఎస్సీలకు, బీసీలకు 61, జనరల్ కు 181 స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. సగ భాగం ఉన్న బీసీలకు నాగర్ కర్నూల్లో 61 సర్పంచ్ స్థానాలు కల్పించడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన ప్రభుత్వానికి పలు ప్రశ్నలను సందించారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మ్యానిఫెస్టోను ఎందుకు అమలు పర్చలేదని, చట్ట బద్ధత కల్పించ కుండ జీవో నెంబర్ 9 ఎందుకు తీసుకొచ్చిరని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లాలేదని, పార్లమెంట్లో 42 శాతం బీసీబిల్లు అమలుపై ఎందుకు చర్చించలేదని, రాజ్యాంగం సవరించి, 9 షెడ్యూల్లో బీసీ బిల్లును ఎం దుకు చేర్చలేదని, లోక్సస భలో ప్రయివేట్ మెంబర్ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన పలు ప్రశ్నలను ప్రభుత్వాలకు సందించారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నాయని, ఇందుకు నిదర్శణం బీసీ నాయకత్వం ప్రభుత్వాలు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోందని, ఈ విషయాన్ని బీసీ మేధావులు ,నాయకులు, బీసీలు గుర్తించాలన్నారు.

## అసమగ్ర కులగణన డేటా కారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం

**–జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆగ్రహం...**

**ఇల్లంతకుంట,నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి)** అసమగ్ర కులగణన డేటా కారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నట్లు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అగ్రహం వ్యక్తం చేశారు.ఇల్లంతకుంటలో మండల కేంద్రంలోని మీడియా సమావేశంలో ప్రసంగిస్తూ,కామారెడ్డి డిక్లరేషన్ బూటకం,అభయహస్తం మానిఫెస్టో నాటకం బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ధోకా ఇస్తోందని,42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తోందని చెప్పారు.కాంగ్రెస్ ధోకాపై రాజకీయ,విద్యా ఉద్యోగ,కాంట్రాక్టుల్లో రిజర్వేషన్ల కోసం ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.జీవో 46 జారీ చేసి బీసీల ఆశలపై నీళ్ళు చల్లినట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.రిజర్వేషన్లలో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది.బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని,తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేసి,కొత్త గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి బీసీ రిజర్వేషన్లు సవరణ చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్ళాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తుంటే దున్నపోతు మీద వానపడ్డట్టు ఉంది అని పేర్కొన్నారు."రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో 80 శాతం బీసీ జనాభా ఉన్నప్పటికీ,రాజకీయ పలుకుబడితో కొందరు కుట్రపూరితంగా వ్యవహరించి ఒక్క వార్డులో కూడా బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వలేదు.తిప్పాపూర్ గ్రామంలో కూడా బీసీ జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ,ఒక్క వార్డు కూడా కేటాయించలేదు.ఈ అంశంపై అధికారులు సమీక్ష చేసి తప్పుల తడకన ఉన్న రిజర్వేషన్లు సవరించి కొత్త గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్,ఆర్డీవో బీసీలకు జరుగుతున్న అన్యాయం పైన పునర్ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు".ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య,కునబోయిన రఘు,ఎండి సాదుల్,కొట్టే వెంకన్న,అంతగిరి భాస్కర్,ఎండి సలీం,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేల్చారని పిటిషన్ ఇచ్చినా పట్టింపు లేదు...

**–మాజి మంత్రి హరీష్ రావు...**

**జమ్మికుంట, నవంబర్ 25( మన వార్త ప్రతినిధి):** చెక్ డ్యాం ను మందు బాంబులు పెట్టీ పెల్చారని రైతులు,ఇరిగేషన్ అధికారులు పిటిషన్ ఇచ్చినా అధికారులు పట్టించు కోలేదని మాజి మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఓదెల మండలం గుంపుల,జమ్మికుంట మండలం తనుగుల గ్రామాల మధ్య ధ్వంసమైన చెక్ డ్యాం ను మాజి మంత్రి బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు,శాసనసభ్యులు గంగుల కమలాకర్,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలు తీర్చడానికి పంటలు పండి రైతుల ముఖాలల్లో నవ్వులు చూడాలని కెసిఆర్ చెక్ డ్యాం లను కట్టారని చెప్పారు.లక్షల క్యూసెక్కుల నీటిని సైతం తట్టుకొని చెక్కుచెదరని చెక్ డ్యాం వర్షల లేకున్నా వరద తాకిడి లేకున్నా చెక్ డ్యాం ఎలా కూలిపోతదని ప్రశ్నించారు. అది కూడా రాత్రి కూలిపోవడం ఏంటని ప్రశ్నించారు.ఇసుక మాఫియా తో కాంగ్రెసు కుమ్మక్కై రాత్రికి రాత్రి జిలెట్ బాంబులతో పేల్చారని ఆరోపించారు.బాంబుల శబ్దాలు వినిపించాయనీ డ్యాం ను పేల్చారని రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారని,అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు కూడా పేలుళ్లకు ధ్వంసమైందని నిర్ధారించి పిటిషన్ ఇచ్చినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.జిల్లా కలెక్టర్,సిపి పరిశీలించడానికి వచ్చిన సమయంలో ఇసుక రవాణా జరుగుతున్నా కాబోదుల్లా వ్యవహరించారని ఆరోపించారు. మూడు రోజులు గడచినా దోషులపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.పోలీసులు యంత్రాంగం ప్రభుత్వ చెప్పుచేతల్లో కీలు బొమ్మలా మారి ఇసుక మాఫియా కు అండగా నిలుస్తుందని ఆరోపించారు.గతంలో చెక్ డ్యాం పేల్చివేతకు సిద్దమైన ఇసుక మాఫియాను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అండదండతోనే ఇసుక మాఫియా ఊచకోత కొనసాగిస్తున్నదని హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. చెక్‌డ్యామ్‌ను ఇసుక మాఫియా బాంబులతో పేల్చేసిందని, దీంతో వేలాది మంది రైతులు నష్టపోయారని తెలిపారు. 24 కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన చెక్‌డ్యామ్‌ను ఇలా పేల్చేయడం రైతులపై ప్రత్యక్ష దాడి అని అన్నారు.చెక్‌డ్యామ్ పేల్చివేయడంతో సుమారు 2000 ఎకరాలు సాగుకు ఇబ్బంది కలగడం దురదృష్టకరమని, ఈ దుండగులను వెంటనే అరెస్టు చేసి వారి వద్ద నుంచే నష్టం వసూలు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని గుర్తుచేస్తూ కెసిఆర్ నిర్మిస్తే రేవంత్ రెడ్డి కూల్చే పాలన వచ్చింది" అని హరీష్ రావు ఎద్దేవా చేశారు.ఇసుక మాఫియా టెర్రరిస్టులను మించిపోయే విధంగా రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్నా, ప్రభుత్వం మాత్రం చేతులెత్తేసిందని మండిపడ్డారు. రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులు పక్కన పెట్టి ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు.హుస్సేన్ మియా చెక్‌డ్యామ్ కూల్చినప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుంటే ఈరోజు ఈ ఘటన జరిగేది కాదని హరీష్ రావు గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా ఇదే తరహాలో దాడులు జరిగాయేమో అన్న అనుమానం వస్తోందని, రెండు పిల్లర్లు కుంగిపోయినప్పటికీ ఇప్పటి వరకు మరమ్మతులు చేయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పిన ఏడాదికి ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్న హామీ పూర్తిగా ఫ్లాప్ అయినట్లు విమర్శించారు. రెండు సంవత్సరాలు గడిచినా ఒక్క లక్ష ఎకరాలకు కూడా నీళ్లు అందలేదని అన్నారు.రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయిందని చెప్పి, అదే కాళేశ్వరం భాగమైన మల్లన్నసాగర్ నుంచి 8,000 కోట్లు ఖర్చు చేసి మూసి నదిలో నీళ్లు తీసుకురాగలమంటావా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని వెంటనే కాపర్ డ్యామ్ నిర్మాణం చేసి 2000 ఎకరాలకు నీరు అందించే చర్యలు ప్రారంభించాలి అని హరీష్ రావు డిమాండ్ చేశారు.ఈ సందర్భనలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు రవిశంకర్, సంజయ్,మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ రెడ్డి,పింగళి రమేష్,జమ్మికుంట సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్,జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వర రావు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






## భక్తుల విశ్వాసం దెబ్బతీశిన కాంట్రాక్టర్ – రామాలయ వస్త్రాల పేరుతో అవకతవకలు



**భద్రాచలం, నవంబర్ 25. ( మన వార్త ప్రతినిధి )** శ్రీసీతారామచంద్ర స్వామివారి ఆలయంలో వస్త్ర విక్రయ వ్యవహారంలో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయ వస్త్రాల విక్రయ కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్ భక్తులు సమర్పించే పవిత్ర వస్త్రాల బదులు బయట మార్కెట్ నుంచి చవకబారు వస్త్రాలను కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్టు పోలీసులు పట్టుబట్టారు. ఈ ఘటన భద్రాచలం రామాలయ పరిధిలో తీవ్ర సంచలనం సృష్టించింది. మంగళవారం ఉదయం ఎస్పీఎఫ్ సిబ్బంది ఆలయ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వస్త్రాలతో వెళ్తున్న వ్యక్తిని ఆపి విచారణ జరిపారు. అతను బయట మార్కెట్ నుంచి కొనుగోలు చేసిన చీరలు, పంచెలు, శాలువాలను స్వామివారి పేరుతో విక్రయానికి తీసుకెళ్తున్నట్టు తేలింది. పోలీసులు మొత్తం మూడు చీరలు, ఏడు పంచెలు, రెండు శాలువాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే స్వామివారి వస్త్రాల వేలంపాటలో ఈసారి 50 లక్షల రూపాయలకు కాంట్రాక్ట్ దక్కించుకున్న చెంచు వెంకట సుబ్బారావు, భక్తులు సమర్పించిన ఒరిజినల్ వస్త్రాల స్థానంలో చవక వస్త్రాలను కలిపి బిల్లులు లేకుండా విక్రయిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని ఆలయ ఉన్నతాధికారులకు తెలియజేయగా, ఈవో దామోదర్ రావు ఘటనను పరిశీలించి ధృవీకరించారు. "బయట నుండి కొనుగోలు చేసిన వస్త్రాలను స్వామివారి పేరుతో విక్రయించాలనే విషయంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని ఈవో పేర్కొన్నారు. రామాలయ భక్తులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిన కాంట్రాక్టర్‌పై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై తాగు విచారణ జరుపుటకు గాను భద్రాచలం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినదని ఆలయ అధికారులు ప్రకటన ద్వారా తెలియజేసారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు...




**–నియోజక వర్గ ఇన్చార్జి ప్రణవ్...**

**జమ్మికుంట, నవంబర్ 25( మన వార్త ప్రతినిధి ):** మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా,గ్రామీణ ప్రాంతాల్లోనీ మహిళ స్వయం సహాయక సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని,హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 3,952 లబ్దిదారులకు 3 కోట్ల 83 లక్షల వడ్డీలేని రుణాల నిధులను విడుదల చేసామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళ అభివృద్ధి ప్రాధాన్యతగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గృహలక్ష్మి,మహాలక్ష్మి లాంటి అనేక పథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టామని ఇప్పుడు వడ్డీ లేని రుణాల నిధులు మంజూరుతో మహిళలకు మరింత చేయూతనిచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని అన్నారు.ఈ నిధుల మంజూరు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ,మహిళలు తమ వ్యాపారాలను,స్వయం ఉపాధి కార్యక్రమాలను మరింత విస్తరించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు...



**–నియోజక వర్గ ఇన్చార్జి ప్రణవ్...**

**జమ్మికుంట, నవంబర్ 25( మన వార్త ప్రతినిధి):** మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా,గ్రామీణ ప్రాంతాల్లోనీ మహిళ స్వయం సహాయక సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని,హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 3,952 లబ్దిదారులకు 3 కోట్ల 83 లక్షల వడ్డీలేని రుణాల నిధులను విడుదల చేసామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళ అభివృద్ధి ప్రాధాన్యతగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గృహలక్ష్మి,మహాలక్ష్మి లాంటి అనేక పథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టామని ఇప్పుడు వడ్డీ లేని రుణాల నిధులు మంజూరుతో మహిళలకు మరింత చేయూతనిచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని అన్నారు.ఈ నిధుల మంజూరు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ,మహిళలు తమ వ్యాపారాలను,స్వయం ఉపాధి కార్యక్రమాలను మరింత విస్తరించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల హక్కులపై రాష్ట్ర నిర్లక్ష్యం....

**–ఉస్మానియా యూనివర్సిటీ దివ్యంగా జేఏసీ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ ఆవేదన...**

**ఇల్లంతకుంట,నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి)** ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు న్యాయమైన విద్య అందకపోవడం విషయంలో ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడినట్టు ఉస్మానియా యూనివర్సిటీ దివ్యంగా జేఏసీ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి హక్కులను ఉల్లంఘిస్తూ విధానాలు తీసుకుంటోందని తెలిపారు.తెలంగాణలో విడుదలైన డీఎస్సీ 2024 నోటిఫికేషన్ ప్రకారం,ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ప్రక్రియ వికలాంగుల హక్కుల చట్టం 2016,విద్య హక్కు చట్టం 2009,మరియు సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘిస్తోంది.మొత్తం 1,523 పోస్టులలో 796 ఎస్ జీ టి పోస్టులను 100 శాతం భర్తీ చేయగా,స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో 727 పోస్టులలో 507 (70 శాతం) ప్రమోషన్ కోటాకు కేటాయించబడి,కేవలం 220 (30 శాతం) మాత్రమే నేరుగా భర్తీ చేయడం జరిగింది.ప్రత్యేక ఉపాధ్యాయ స్పెషల్ డీఎస్సీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి విడుదలైన నోటిఫికేషన్‌లో,ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను నేరుగా భర్తీ చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను నేరుగా రాత పరీక్ష ద్వారా నియమించకపోవడం, దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోవడానికి కారణమని ఆయన తెలిపారు..ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులు మరియు వీరికి బోధించే ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయ అభ్యర్థులు సరైన న్యాయం పొందేలా,మరియు దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు వెంటనే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి అని తెలియజేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది

**–రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ నవంబర్ 25 (మన వార్త )** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామానికి చెందిన 50 మంది మహిళలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న పథకాలు, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి విషయాల గురించి మహిళలకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సబండ వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం ప్రతినిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నేడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, వారి వెంటే ఉండి పార్టీ అభివృద్ధి కోసం, నియోజకవర్గ అభివృద్ధిలో తోడుంటామని తెలిపారు.



# ఇల్లందకుంటలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**జమ్మికుంట, నవంబర్ 25( మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇల్లందకుంట మండలంలోని ఇల్లందకుంట గ్రామంలో పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ కార్యక్రమంలో పాల్గొని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నదని తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ సకాలంలో జరుగుతుందని చెప్పారు. మహిళలకు అవసరమైన వడ్డీ లేని రుణాలు, ఇంధిరా మహిళా శక్తి పథకం ద్వారా లభించే పెట్రోల్ బంకులు, విద్యా సహాయం, ఆరోగ్య బీమా, మహిళా శక్తి కాంటీన్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణ సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యతలేనివని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు ఉపయోగకరంగా, ప్రతి మహిళ సగౌరవంగా ధరించగల నాణ్యతతో ఉన్నాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి, సంక్షేమం కొనసాగించాలని" మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ పిఎం రాచపల్లి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గోలి కిరణ్, మీస రాజయ్య, మంకు ఐలయ్య, భోగం పృథ్వి, గుండారపు సాయి, గంగారపు మహేష్, పైడిపల్లి దేవేందర్, మారపెల్లి వంశీ, మారపెల్లి సదయ్య, జాక్కు కుమార్, రేణికుంట్ల రవీందర్, కారోబార్ కొత్తూరు కుమార్, వీవోఏలు ఏ కవిత, పి శారద, ఆర్ రజిత, ఆర్ రాధిక, సీసీలు మొగిలి, జనార్ధన్, శ్రీనివాస్, వీవోవోబిలు షహనాజ్, భవాని, హరిప్రియ, జ్యోతి, మరియు మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# విద్యార్థులకు స్నేహిత పై అవగాహన...

**జమ్మికుంట, నవంబర్ 25( మన వార్త ప్రతినిధి):**స్నేహిత కార్యక్రమం విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం పేజ్ 2 కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి మరియు రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని, విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని, మంచి స్పర్శ మరియు చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పరు. మంచి స్నేహితులను కలిగి ఉండాలని, ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని చెప్పారు. ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల భద్రత అంటే కేవలం పోలీస్, ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం, సమాజం విద్యావ్యవస్థ, సమానంగా బాధ్యత వహించాలని, ఎవరైనా బాలికలను వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వరుణ, మండల విద్యాధికారి హేమలత, సిడిపిఓ సుగుణ, స్పెషల్ ఆఫీసర్ సుప్రియ , హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి అపూర్వ, మహిళా కానిస్టేబుల్ సోనీ, ఏఎన్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# ఏబూసి రామస్వామి చిత్ర పటానికి నివాళులు...

**జమ్మికుంట, నవంబర్ 25( మన వార్త ప్రతినిధి):** విద్యోదయ విద్యాసంస్థ వ్యవస్థాపకుడు ఏబూసి రామస్వామి చిత్ర పటానికి మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మరియు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సింగిల్ విండో ఛైర్మన్ పొనగంటి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొడిమ్యాల శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం జాతర

**కొడిమ్యాల:నవంబర్ 25 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలంలో రెండవరోజు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, జాతర ఘనంగా జరిగాయి స్వామి వారి ఉచ్చవ మూర్తులని కొడిమ్యాల పురవిధులలో ఊరేగింపు నిర్వహించడం ప్రజలు భారీ ఎత్తున పాల్గొని స్వామి వారికీ మంగళ హారతులతో దర్శించుకోవడం జరిగింది సాక్షాత్తు ఏడుకొండల వెంకటేశ్వరడే మా ఊరిలోకి వచ్చాడని భక్తులు మురిసిపోయారు రేపు కళ్యాణం మరియు జాతరతో ఉచ్చవాలు ముగుస్తుండడంతో భారీ సంఖ్యలో భక్తులు దర్శనాలు చేసుకుంటున్నారు ప్రతిరోజూ అన్నదానం నిర్వహిస్తున్నారు




# సహకార సంఘం అక్రమాలపై విచారణ తేలాల్సిందే...

**-95 లక్షల నష్టం ఆరోపణలపై సభ్యులు మళ్లీ ఫిర్యాదు పూర్తి విచారణకు హామీ...**

**ఇల్లంతకుంట,నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సహకార సంఘంలో భారీ స్థాయిలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు సభ్యులు తీవ్రంగా ఆరోపించారు. ఖరీఫ్ 2021 నుండి 2024 వరుస సీజన్లలో సెంటర్ల నిర్వహణలో జరిగిన అక్రమాల కారణంగా సంఘానికి దాదాపు రూ. 95 లక్షల పైగా నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంగా, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గత నెలలోనే జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ, సరైన పరిష్కారం రాలేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఈ నెల 25, మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విచారణాధికారి అసిస్టెంట్ రిజిస్టర్ లచ్చయ్యకు ఆధారాలను సమర్పించామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ అవకతవకలకు పాల్పడిన వారెవరో గుర్తించబడే వరకు వదిలిపెట్టేది ప్రసక్తే లేదని, పూర్తి విచారణ జరుగాల్సిందని స్పష్టం చేశారు. విచారణాధికారి లచ్చయ్య, "పూర్తి స్థాయి విచారణ జరిపి, తప్పుల తడకన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం"అని హామీ ఇచ్చినట్టు సభ్యులు తెలిపారు. ప్రతి సారి ఫిర్యాదులు వచ్చినప్పటికీ సమస్యకు పూర్తి పరిష్కారం రాలేదని, ఈసారి నిజాలు వెలుగులోకి రావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంఘ పాలకవర్గ డైరెక్టర్లు గన్నారం వసంత-నరసయ్య, చల్ల నవీన్ కుమార్, మాజీ డైరెక్టర్ నాయని నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నిష్పక్షపాతంగా ఎన్నికలు విధులు నిర్వర్తించాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు ఎంసీసీపై శిక్షణ...**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ - 25 (మన వార్త )**రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొనకూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై తెలియజేశారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ లక్ష్యంతో నిలిచిన గువాహటి టెస్టు.. విఫలమైన ఓపెనర్లు

**గువాహటి, నవంబర్ 25,**

గువాహటి వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు సమిష్టి వైఫల్యంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. తొలి రెండు రోజులు నుంచి ఆధిక్యం సాధించిన దక్షిణాఫ్రికా, నాలుగో రోజుకే మ్యాచ్‌పై పూర్తిస్థాయి పట్టు సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో 289 పరుగుల లీడ్ తీసుకున్న సఫారీ జట్టు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 260 పరుగులు చేసిన వెంటనే ఇన్నింగ్స్‌ను ముగించింది. దీంతో భారత్ ముందుకు 549 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఈ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భారత జట్టుకు ఆరంభంలోనే షాక్‌లు తగిలాయి. రెండో ఇన్నింగ్స్‌లోనైనా బాధ్యతగా ఆడాల్సిన ఓపెనర్లు మళ్లీ విఫలమయ్యారు. యశస్వీ జైస్వాల్ 13 పరుగులు చేయగా, కేఎల్ రాహుల్ 6 పరుగులకే వెనుదిరిగారు. వారిని వరుసగా మార్కో జాన్సెన్, హార్మర్ ఔట్ చేయడంతో భారత్ 21 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 27 పరుగులు చేసింది. క్రీజులో నైట్‌వాచ్‌మన్‌గా కుల్దీప్ యాదవ్ 4 పరుగులతో, సాయి సుదర్శన్ 2 పరుగులతో నిలిచారు. ఇంకా భారత్ విజయానికి 522 పరుగులు అవసరం కాగా, చేతిలో ఎనిమిది వికెట్లు మాత్రమే ఉన్నాయి. గెలుపు సంగతి అటే ఉంచితే కనీసం డ్రా దిశగా సాగాలన్నా రోజంతా వికెట్లు కోల్పోకుండా ఆడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో ట్రిస్టన్ స్టబ్స్ 94, టోనీ డి జోర్జి 49 పరుగులతో జట్టుకు భారీ బలం చేకూర్చారు. వీరి నాలుగో వికెట్ భాగస్వామ్యం సఫారీల ఆధిక్యాన్ని 450 పరుగులు దాటించింది. ఈ భాగస్వామ్యాన్ని రవీంద్ర జడేజా చెదరగొట్టినా అప్పటికే ఆలస్యం అయిపోయింది. అనంతరం 260 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను ముగించారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు తీసుకున్న మార్కో జాన్సెన్ మరోసారి భారత బ్యాటర్లని ఇబ్బందులకు గురి చేశాడు. ఇప్పుడు ఐదో రోజు భారత మిడిల్ ఆర్డర్‌పై అన్ని ఆశలు ఉన్నాయి. డ్రా అయినా సాధించాలంటే కనీసం ఐదు సెషన్లు వికెట్లు కాపాడుతూ ఆడాల్సి ఉంటుంది. లేకపోతే ఈ సిరీస్‌లో దక్షిణాఫ్రికా క్లీన్‌స్వీప్‌కు మరో అడుగు దగ్గరయ్యేలా కనిపిస్తోంది. అభిమానులు మాత్రం చివరి రోజు ఏదైనా అద్భుతం జరుగుతుందా..? అనే ఆశతో టీవీల ముందు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# కోహ్లీ ముంబై చేరికతో వన్డే జోష్

**ముంబై, నవంబరు 25**భారత జట్టు మాజీ నాయకుడు విరాట్ కోహ్లీ మళ్లీ మైదానంలో మెరుస్తాడన్న ఆశతో అభిమానులు ఎదురుచూస్తున్నారు. దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడు వన్డేల పరంపరకు అతడు సిద్ధమయ్యాడు. లండన్ నుంచి స్వదేశానికి చేరుకున్న వెంటనే ముంబై విమానాశ్రయంలో అడుగు పెట్టిన కోహ్లీ సాధారణ దుస్తుల్లోనే కనిపించి అభిమానులతో ఆత్మీయంగా ఫొటోలు దిగాడు. గతంలో టీ20లకు, ఈ ఏడాది టెస్టులకు వీడ్కోలు పలికిన కోహ్లీ ఇప్పుడు వన్డేలకే పరిమితమయ్యాడు. ఆస్ట్రేలియా పర్యటనలో రెండు మ్యాచ్‌ల్లో పరుగులేకున్నా, సిడ్నీలో అర్ధశతకంతో తన ఫామ్‌ను చాటాడు. ప్రస్తుతం వన్డేల్లో 51 శతకాలు, 75 అర్ధశతకాలు బాదిన అతడు సఫారీలపై బ్యాట్ ఝూలిపిస్తే కొత్త రికార్డులు ఖాయమని క్రికెట్ వర్గాల్లో చర్చనం. ఈ నెల 30న రాంచీ వేదికగా తొలి పోరు ఉండడంతో కోహ్లీ త్వరలోనే జట్టు శిబిరంలో చేరనున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై వరుస డకౌట్స్ తర్వాత అజేయంగా జట్టును గెలిపించిన అతడు క్రీజులో సుదీర్ఘంగా నిలిచి అర్ధశతకం సాధించాడు. ఆ ఇన్నింగ్స్‌లోనే 52 పరుగుల వద్ద కుమార సంగక్కరకు చెందిన భారీ పరుగుల రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం కోహ్లీ వన్డేలలో 14,235 పరుగులతో నిలిచుండగా, సచిన్ టెండూల్కర్ 18,426 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. వన్డేలు%-%టీ20లు కలిపితే కోహ్లీ పరుగుల సంఖ్య 18,437కి చేరి సచిన్ కంటే ఒక పరుగు ముందంజలో ఉన్నాడు.




# ఇండస్ట్రీలో కొత్త ట్రెండ్..




## – వారాణాసి స్ట్రాటజీని ఎన్టీఆర్–నీల్ కూడా ఫాలో అవుతున్నారా..?

హైదరాబాద్, నవంబర్ 25, రాజమౌళి – మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారాణాసి ప్రాజెక్ట్‌తో భారతీయ సినీ ప్రచారానికి సరికొత్త దారి తెరచింది. సినిమా పేరు, కాన్సెప్ట్‌ను చిన్న పోస్టర్ లేదా సోషల్ మీడియా పోస్టులతో కాకుండా, భారీ వేదికపై గ్రాండ్ ఈవెంట్ రూపంలో ప్రకటించడంతో దేశవ్యాప్తంగా భారీ చర్చ మొదలైంది. పాత్రలు, కథ, థీమ్‌ను ఒకేసారి ప్రేక్షకులకు పరిచయం చేసేలా ఏర్పాటు చేసిన ఆ కార్యక్రమం సినీ ప్రమోషన్‌కు కొత్త నిర్వచనం ఇచ్చిందని విశ్లేషకులు అంటున్నారు. ఇది దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా హాలీవుడ్ మీడియా దృష్టిని ఆకర్షించి, ప్రపంచ స్థాయిలో చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అదే తరహా స్ట్రాటజీని ఎన్టీఆర్ %–% ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రానికి అనుసరించేందుకు ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నెట్టింట జోరందుకుంది. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉందని ప్రచారం జరుగుతున్నప్పటికీ, అది ఇంకా ఖరారు కాలేదని నిర్మాత రవి శంకర్ స్పష్టం చేశారు. డ్రాగన్ కేవలం ఒక ఆప్షన్ మాత్రమేనని, అధికారికంగా శీర్షిక ఇంకా నిర్ణయించలేదని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కిస్తున్నామని, ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతారం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆయన వివరించారు. వారాణాసి మాదిరిగానే ఈ చిత్రానికి కూడా టైటిల్, ఫస్ట్ గ్లింప్స్‌ను పెద్ద స్థాయి ఈవెంట్ ద్వారా విడుదల చేయాలనే ఆలోచనలో యూనిట్ ఉన్నట్లు సమాచారం. ఇలా చేస్తే సినిమా మీద ఆసక్తి దేశం మొత్తం మాత్రమే కాకుండా విదేశాల్లోనూ విస్తరిస్తుందని, తక్కువ సమయంలోనే భారీ బజ్ సృష్టించవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అంతేకాదు, సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకెళ్లే అవకాశం కూడా ఈ గ్రాండ్ ఈవెంట్ మోడల్ ద్వారా కలుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వారాణాసి టైటిల్ రివీల్ తర్వాత పరిశ్రమలో 'టైటిల్ ఈవెంట్' అనే కొత్త దిశ మొదలైందని అంటున్నారు. ఇప్పుడు అదే బాటలో ఎన్టీఆర్ – నీల్ చిత్రం కూడా అడుగులు వేస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. హాలీవుడ్ స్థాయి ప్రచారం, విదేశీ మీడియా అటెన్షన్, గ్లోబల్ ఆడియన్స్ చేరుకోవడం వంటి లాభాల దృష్ట్యా ఈ కొత్త విధానం భవిష్యత్తులో మరిన్ని పెద్ద ప్రాజెక్ట్స్‌కు ట్రెండ్‌గా మారే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఆస్కార్ నామినేషన్ రేసులో మహావతార్ నరసింహ



ముంబై, నవంబర్ 25 చిన్న సినిమాగా సైలెంట్‌గా థియేటర్లలో రిలీజై, కేవలం నోటి మాట ప్రచారంతోనే మెగా విజయం సాధించిన 'మహావతార్ నరసింహ' ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై అడుగుపెట్టింది. ఈ యానిమేటెడ్ చిత్రం 98వ ఆస్కార్ అవార్డుల నామినేషన్ పోటీ దశకు అర్హత సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 35 యానిమేటెడ్ సినిమాల జాబితాలో ఈ చిత్రం చోటు దక్కించుకోవడం భారత సినీ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. రిలీజైన తొలి రోజుల నుంచే పాజిటివ్ స్పందన తెచ్చుకున్న ఈ చిత్రం, థియేటర్లలో ?300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ తరువాత డిజిటల్ మాధ్యమంలో స్ట్రీమింగ్ అయిన తర్వాత కూడా కోట్ల సంఖ్యలో వ్యూస్‌తో మరోసారి తన సత్తా చాటుకుంది. భారీ ప్రమోషన్ లేకపోయినా, కేవలం కంటెంట్ బలంతోనే ఈ స్థాయికి చేరడం చిత్ర బృందానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. నరసింహ పురాణం, విష్ణు పురాణం, శ్రీమద్భాగవతంలోని కథనాలను ఆధునిక యానిమేషన్ టెక్నాలజీతో తెరకెక్కించడం ఈ సినిమాకు ప్రధాన బలం. నరసింహ అవతార శక్తి, మానవ విలువలు, ధర్మ పరిరక్షణ వంటి భావనలను విజువల్‌గా అత్యద్భుతంగా చూపించారని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. హొంబలే ఫిలిమ్స్ నిర్మించిన ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించారు. జనవరి 22, 2026న ఆస్కార్ ఫైనల్ నామినేషన్లను ప్రకటించనున్నారు. అప్పటికి 'మహావతార్ నరసింహ' తుది జాబితాలోకి వస్తే%ౌ% ఆస్కార్ నామినేషన్ పొందిన తొలి భారతీయ యానిమేటెడ్ చిత్రంగా చరిత్ర సృష్టించనుంది. మార్చి 15, 2026న ఆస్కార్ అవార్డుల వేడుక జరగనుంది. ఇక మరోవైపు, దర్శకుడు నీరజ్ ఘయ్వాన్ తెరకెక్కించిన 'హోంబౌండ్' సినిమా ఇప్పటికే భారత్ అధికారిక ఎంట్రీగా ఎంపికై, అంతర్జాతీయ ఫీచర్ విభాగంలో పోటీ పడుతోంది. రెండు వేర్వేరు విభాగాల్లో భారత సినిమాలు ఆస్కార్ రేసులో నిలవడం దేశవ్యాప్తంగా సినీ ప్రేమికుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. థియేటర్లు, డిజిటల్ వేదికలు జయించిన 'మహావతార్ నరసింహ' ఇప్పుడు ప్రపంచ వేదికపై కూడా భారతీయ యానిమేషన్‌కు గుర్తింపు తెచ్చే అవకాశాన్ని తెచ్చుకుని ముందుకు సాగుతోంది. ఈ చిత్రం ఫైనల్ నామినేషన్ వరకూ చేరి ఆస్కార్ చరిత్రలో చోటు దక్కించుకుంటుందా అనే ఉత్కంఠ సినీ వర్గాల్లో కొనసాగుతోంది.

# సింగర్‌గా మారేందుకు నవీన్ పోలిశెట్టి కష్టాలు..

## – 'అనగనగా ఒక రాజు' తొలి పాటకు లాంచ్ ఫిక్స్...




హైదరాబాద్, నవంబర్ 25 వినోదంగా రూపుదిద్దుకుంటున్న 'అనగనగా ఒక రాజు' చిత్రంతో నవీన్ పోలిశెట్టి తొలిసారిగా గాయకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇప్పటికే ఈ విషయంపై అభిమానుల్లో ఆసక్తి పెరిగిపోగా, తాజాగా చిత్రబృందం అధికారికంగా కీలక ప్రకటన చేసింది. నవీన్ స్వయంగా పాడిన 'భీమవరం బాల్మా' పాటను నవంబర్ 27న విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పాట కోసం నవీన్ తీసుకున్న శ్రమను చూపిస్తూ సరదా టచ్‌తో రూపొందించిన ఓ వీడియోను కూడా మేకర్స్ విడుదల చేశారు. గాయకుడిగా మారేందుకు ఆయన పడుతున్న కష్టాలు, రిహెర్సల్స్‌లో చేసిన సరదా మోమెంట్స్ అన్నీ కలిసి ఆకట్టుకునేలా ఈ వీడియోను రూపొందించారు. ఈ క్లిప్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతోంది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తోంది. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, సంగీతం మిక్కీ జే మేయర్ అందిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 14న ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఇక ఇటీవల విడుదల చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియోకు కూడా మంచి స్పందన లభించింది. రాజుగారి పెళ్లి అంటూ వినోదాత్మక డైలాగ్స్, నవీన్ ప్రత్యేక హాస్య శైలి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ మొత్తం ప్రమోషన్‌తో 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు మరింత పెరిగిపోయాయి. నవీన్ గాత్రాన్ని తొలిసారి వినబోయే క్షణం కోసం అభిమానులు ఇప్పుడు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

# వారణాసిలో యంగ్ మహేశ్ బాబు పాత్ర..

# నటించేది ఎవరో తెలుసా..?



హైదరాబాద్, నవంబర్ 25 భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న వారణాసి చిత్రంపై ఆసక్తికర వార్త ఒకటి బయటికి వచ్చింది. దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో మహేశ్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తుండగా, కథలో భాగంగా ఆయన చిన్న వయసు రూపం కూడా చూపించనున్నారని సమాచారం. తాజాగా ఆ పాత్రను ఎవరు పోషించబోతున్నారు అన్నదే ఇప్పుడు సినీ వర్గాలు, అభిమానుల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, మహేశ్ బాబు చిన్న వయసు పాత్రలో నటించేందుకు టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు చిన్న కుమారుడు దర్శన్‌ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, సోషల్ మీడియాలో ఈ వార్త వేగంగా వైరల్ అవుతోంది. ఫౌజీ చిత్రంలో యంగ్ ప్రభాస్‌గా నటించిన అనుభవం ఉన్న దర్శన్‌కు ఇదొక భారీ అవకాశంగా చెప్పుకోవచ్చు. మైథాలజీతో పాటు సైన్స్ ఫిక్షన్ నేపథ్యంతో రూపొందుతున్న వారణాసిలో బాలీవుడ్ నటి ప్రియాంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్‌లో మహేశ్ బాబు త్రిశూలం పట్టుకుని నందిపై స్వారీ చేస్తున్న దృశ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించనున్నారని, 2027, 2029 సంవత్సరాల్లో విడుదల చేసే ఆలోచనలో చిత్రబృందం ఉందని తెలుస్తోంది. అయితే యంగ్ మహేశ్ బాబు పాత్ర, దర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందన్నదే ఇప్పుడు అందరిలో ఉత్కంఠను పెంచుతోంది.

# హీరో–విలన్ రెండో రూపంలో విజయ్ సేతుపతి




హైదరాబాద్, నవంబర్ 25 తెలుగు–తమిళ చిత్ర పరిశ్రమలో నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మక్కళ్ సెల్వన్ విజయ్ సేతుపతి మరోసారి విభిన్న పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఒక వైపు హీరోగా ప్రేక్షకులను అలరించగా, మరోవైపు విలన్‌గా తెరపై రగడ పుట్టించే క్రేజీ లైనప్‌తో ప్రస్తుతం చర్చనీయాంశంగా నిలుస్తున్నాడు. ఇదే నేపథ్యంలో శింబు నటిస్తున్న 'అరసన్' చిత్రంపై కొత్త వెలుగులు పడ్డాయి. వెట్రిమారన్ దర్శకత్వంలో, కలైపులి ఎస్ థాను నిర్మాణంలో రూపొందుతున్న ఈ భారీ చిత్రంలో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా నటిస్తున్నట్టు ఇప్పటి వరకు వినిపించిన సమాచారాన్ని మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఎంతోకాలంగా వాయిదా పడుతున్న అరసన్ షూటింగ్ ఈ వారాంతం నుంచే మొదలుకానుండటం చిత్రబృందం ధృవీకరించింది. తెలుగులో ఈ చిత్రాన్ని 'సామ్రాజ్యం' పేరుతో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. శింబు వరుసగా భారీ చిత్రాలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తుండగా, ఈ సినిమాలో అతనితో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా తలపడబోతుండటం అభిమానుల్లో ఉత్సాహం రేపుతోంది. ఈ ద్వంద్వం తెరపై ఎలా మెరుస్తుందన్న ఆసక్తి పెరుగుతోంది. చిత్రంలోని నాయిక ఎవరనేది మాత్రం ఇంకా రహస్యంగానే ఉంచారు. సమంత పేరు ఎక్కువగా వినిపిస్తున్నప్పటికీ, బృందం నుంచి అధికారిక సమాధానం రాలేదు. ఇప్పటికే విడుదలైన అరసన్ ప్రోమో చిత్రంపై మరింత ఆసక్తి పెంచింది. ఒక కేసులో అరెస్టై, తాను నిర్దోషినని మీడియా ముందు వివరిస్తున్న శింబు పాత్ర పరిచయంతో మొదలైన ఆ దృశ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మూడు హత్యల కేసులో నిందితుడిగా నిలిచిన అతనిపై జడ్జి ప్రశ్నించినప్పుడు చూపే భావోద్వేగం, ఆ తర్వాత బయటపడే అసలు ట్విస్ట్ కథపై ఇంకా మిస్టరీని పెంచింది. మొత్తంగా హీరోగానూ, విలన్‌గానూ రెండింటిలోనూ తనదైన ముద్ర వేసుకుంటూ విజయ్ సేతుపతి మరోసారి ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అభిమానులు మాత్రం శింబు–సేతుపతి పోరాటం ఎలాంటి అదిరే సన్నివేశాలతో రాబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com